# సత్యవాక్య

# The Word of Truth

మీా కొరకు ఆహ్వానం !

# సువార్త కూటములు

## GOSPEL MEETINGS

సమయం : 1983 నవంబరు 13-20 వరకు

స్థలం : విశాఖపట్టణం
రైల్వే స్టేడియంలో

మీా బంధు, మిత్ర, సపరివారముతో వచ్చి
ఆత్మలను రక్షించగల సత్యసువార్తను వినండి !!

వివరములకు ఈ దిగువ సంప్రదించండి :

**NH5 - CHURCH OF CHRIST**
49-35-26, Church Street, Abid Nagar
VISAKHAPATNAM - 530016.

రాజన్ ఎలక్ట్రిక్ ప్రెస్, కాకినాడ.

# సత్య వాక్కు

## క్రైస్తవ మాసపత్రిక

పోస్ట్ బాక్స్ - **80**, కాకినాడ - **533 001**

ఎడిటర్ :
జె. సి. ఛోట్

మేనేజింగ్ ఎడిటర్ :
జాషువా గూటం

సంచిక **4** నవంబరు **1983** సంపుటి **4**

# సంపాదకీయము

## స్వంత భావార్థములు

## *( Private Interpretations )*

డినామినేషన్ల వారితో రక్షణ, సంఘము, ఆరాధన యిత్యాది అంశములను గూర్చి చర్చిస్తున్నప్పుడు, మన విభేదాలకు కారణం భావార్థం చెప్పటలో తప్ప యింకేమీ కాదంటారు. మా అభిప్రాయము మాది, మీ భావం మీది అని చెప్తారు. లేఖనముయొక్క వివరణ, ఆ లేఖన భాగముయొక్క తాత్పర్యము, అది ఏమి బోధిస్తున్నదో లేక ఏమి బోధిస్తున్నదని వారు తలస్తారో అదే సరియైన భావార్థమని వారి ఉద్దేశం.

క్రీస్తునందు విశ్వాసముంచే వారిలో వ్యత్యాసాలు ఉన్నందువలన, ప్రత్యక్షంగా డినామినేషన్ల వారు వ్యాఖ్యానమును ఆధారము చేసికొని ఆ భేదములను విశదీకరిస్తారు. విభజన సమస్యకు లేఖనముల యొద్దకు వెళ్ళి నిజమైన పరిష్కారాన్ని కనుగోటానికి బదులు భావార్థమే సరియైన సమాధానమని సమర్థిస్తారు. దేవుని వాక్యంలో నిర్దే

కింపబడిన సత్యాన్ని అంగీకరింపక పోవుటయే విభజనకు వాస్తవమై కారణమని అలాంటివారు అవగాహన చేసుకోవాలి. చాల కాలము క్రితం పేతురు యిలా వ్రాసాడు : "అంతేకాక మరి నిశ్చయమైన ప్రవక్తల వాక్కు మనకు వుంది. అది అంధకారంలో ప్రకాశిస్తున్న దీపములాగా వుంది. అరుణోదయమై వేగుచుక్క మీ హృదయంలో ఉదయించేదాకా మీరు వాళ్ళ వాక్కులో లక్ష్యం వుంటే బాగుంటుంది. కాని మొట్టమొదట మీరు తెలుసుకోవల్సిందేమిటంటే లేఖనంలో ప్రవక్తలు చెప్పిన ఏ వాక్కును ఎవరూ తన సొంత తలంపువల్ల వివరించలేరు. ఎందుచేతనంటే ప్రవక్తలు చెప్పిన వాక్కులో ఏవీ మానవచిత్తంవల్ల కలగలేదు. గాని వారు దేవుని పవిత్రాత్మ వశులై దేవుని వాక్కులు పలికారు" (2 పేతురు 1:19-21). దీని అర్థమేమిటంటే మనలో ఎవనికైనను సువార్తికులకైనను పాస్టర్లుకైనను బిషప్పులకైనను పోపులకైనా యింకెవరికైనాగాని మన సొంత లేక వ్యక్తిగతమైన భావార్థము చెప్పుటకు హక్కులేదు. దేవుడు మనందరితో ఒకే రీతిగా మాట్లాడియున్నాడు. ఆయన ఒకనితో ఏది చెబితే అది అందరకు చెప్పినట్లే. గనుక మనము ఆయనను నమ్మి ఆయనకు లోబడాలి. మతసంబంధ విషయాల్లో ఒకడు ఒకదాన్ని మరొకడు వేరేదాన్ని విశ్వసిస్తే వారిద్దరు రైటు కాలేరు; ఉభయులు తప్పు కావచ్చు. గాని ఎవరైతే దేవుడు చెప్పినదాన్ని నమ్మి ఆయన బోధను శిరసావహిస్తారో వారు మాత్రమే రైటు. వేరేదాన్ని విశ్వసించి, వారి ఊహానుసారముగా వ్యాఖ్యానించి, అవలంబిస్తున్నట్లయితే వారు తప్పు చేస్తున్నట్లే.

భావార్థము చెప్పుటవలన తలయెత్తే విభజనకరమైన సమస్యలలో ఒక ఉదాహరణ: విశ్వాసము మూలమున మాత్రమే రక్షణ కలుగునని వారు వ్యాఖ్యానిస్తారు. అప్పుడు మనము - "నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును నమ్మనివానికి శిక్ష విధింపబడును

(మార్కు 16:16) క్రీస్తు చెప్పినదాన్ని ప్రస్తావిస్తే, బాప్తిస్మంయొక్క
ఆవశ్యకతను గూర్చి క్రీస్తు బోధించుచున్న యెడల - నమ్మక బాప్తిస్మం
పొందనివాడు శిక్షింపబడునని ఆయన చెప్పి యుండేవాడని బుకా
యించటానికి సకలవిధాల ప్రయత్నిస్తారు. "దేవుడు ఈ లోకాన్ని
ఎంతగానో ప్రేమించి తన ఏకైక కుమారుణ్ణి ప్రసాదించాడు. ఆ
కుమారునిపై నమ్మకం వుంచేవారెవరైనా సరే నాశనం కాకూడ
దని శాశ్వత జీవం పొందాలని దేవుని ఉద్దేశం." యోహాను 3:16 లో
కూడ బాప్తిస్మ ప్రసక్తి లేదని చెప్పబోతారు. లేఖనాల్లో ఏమిచెప్ప
బడియున్నదో దానిలో యున్న పదముల అర్థాన్ని గూర్చియైనా
యోచింపక ఒక లేఖనముకు విరుద్ధముగా మరొకదాన్ని వ్యూహాపరచి
ముగింపుకు వచ్చేస్తారు. దీనికి ఒక ఉదాహరణ: నిజమైన విశ్వాసము
రక్షిస్తాది. కాని కేవలం విశ్వాసమే కాదు. యాకోబు 2 చదువుము.
ప్రభువును నిజంగా నమ్మేవాడు ఆయనకు లోబడతాడు. పిమ్మట
అపొ. 2:38; 22:16 వంటి వాక్యాలను చదువునపుడు విశ్వాసము కల్గి
మారుమనస్సు, బాప్తిస్మం పొందిన తరువాతే రక్షణ కల్గుతాదని యిట్టే
గ్రహింపగలడు. ఇది భావార్థ విషయం కాదుగాని ఆ అంశాన్ని
గూర్చి ప్రభువు తన వాక్యంలో చెప్పిన దానినంతటిని అంగీకరించ
డమే. అభిలాష ఉన్నట్లయితే ప్రతి ఒకడు పరీక్షించి గ్రహింపగలడు,
భిన్నార్థము చెప్పటానికి చాలా కష్టపడాల్సి వుంటుంది.

మానవుని సొంత వ్యాఖ్యకు మరొక నిదర్శనం సంఘం అను
పదం నిర్వచించడం, ఏ వ్యక్తియైనా అన్ని డినామినేషనల్ సంఘాలు
సత్యమైనవే అని అన్నట్లయితే అవి చాలా ఉన్నాయి గనుక వాటన్ని
టిని సమన్వయం చేయటానికి అతడు పరిష్కారమార్గం కనుక్కోవలసి
యుంది. అందువల్ల ప్రతి డినామినేషను మొత్తములో ఒక భాగం
లేక బైబిలులో చదువుచున్నట్లు డినామినేషన్లన్నీ సమకూడి ఒకే
సంఘం ఔతాదని వివరిస్తాడు. కాని లేఖనములయొద్దకు వెళ్ళి అలాంటి

బోధకు మద్దత్తు నెట్లు కనుగొనగలం? డినామినేషనలిజం విభజన
చిహ్నం. అది వినాశకరము గనుక దేవుడు దాన్ని అసహ్యించు
కొంటాడు (సామె 6:19; మత్తయి 6:24). పౌలు జీవించిన కాలములో
కొరింథు పట్టణమందున్న సంఘములో విభజన ఏర్పడింది. అంత
వలన పౌలు దానిని ఖండించినాడు. అక్కడున్న క్రైస్తవు లందరు
మాటలోను క్రియలోను ఏక భావము కలిగియుండాలని విజ్ఞప్తి చేసా
(1 కొరింథీ 1). అంత మాత్రమే గాక సంఘమనగా రక్షింపబడి
వారితో సమకూర్చబడి, "వెలుపలికి పిలువబడినవారు" అని బైబి
బోధించుచున్నది (అపొ. 2 : 47). క్రీస్తు దానిని నిర్మించాడు
(మత్తయి 16:18), ఆయన ఒక్కడే ఉన్నాడు (ఎఫెసీ 4 : 4-6)
సంఘము క్రీస్తు యొక్క ఆత్మీయ శరీరముగా (1 కొరింథీ 12
కొలస్స 1 : 18; ఎఫెసీ 1 : 22, 23, 5 : 23-27), గృహము లే
దేవుని కుటుంబముగా (1 తిమోతి 3 : 15), క్రీస్తు వధువుగా
(రోమా 7:1-4; ఎఫెసీ 5:23-27; ప్రకటన 21) నిర్వచింపబడియున్నది.
అది కేవలం న్యాయానికి నిలబడతాడి. మనుష్యులు ప్రభువును విశ్వ
సించి ఆయన బోధకు విధేయత జూపినపుడు ఆయన వారినంద
రక్షించి ఒకే సంఘానికి, ఆయన సంఘానికే చేరుస్తాడు. అప్పుడు
వారందరు ఒకే నామమున, ఆయన నామాన్నే పెట్టుకొని, వారందరు
ఒకే విధముగా ఆరాధన చేస్తారు. అందరు కలిసికట్టుగా కృషి చేస్తా
గనుక ఒకానొక దినమున వారందరు పరలోకములో సమిష్టిగా యుం
గలరు. నరుని నరుడు వెంబడించుటవలన బైబిల్లో అగుపడని ఏదో ఒక
సంఘములో కలసిపోయి, మానవ కల్పిత నామములను ధరించు
కొంటూ, దేవుని బోధకు వ్యతిరేకమైన వాటిని అభ్యసిస్తారు. ఇవ్విధ
ముగా జరిగినపుడు ఏ వ్యాఖ్యానమును సరియైనది కాజాలదు. మాన
వుడు బైబిలు నొద్దకు మరలి అది బోధిస్తున్న ప్రకారం ప్రవర్తి
తనను తాను రక్షించుకొంటాడు, యితరులను క్రీస్తు సంఘానికి చేర్చి
రక్షిస్తాడు.

మత ప్రపంచములో ఈ రకమైన వైఖరి అంతకంతకు ఎక్కువగుచున్నది. వివిధములైన ఆరాధన, పలురకములైన ఆర్గనైజేషను, కోకొల్లలైన పేర్లను మున్నగువాటిని పరిశీలించుము. ఇలాంటివాటిలో దేనినో ఒకదానిని ప్రకటిస్తూ, అనుసరిస్తున్న మానవుడు ఎట్లు తప్పించుకొంటాడు? అధికసంఖ్యాకులు సత్యాన్ని చూడకుండా తమ నేత్రాలు మూసుకొన్నారు. ఒక సంఘముకంటె మరొక సంఘము మంచిదని, నమ్మకంగాను, నిజాయితీగాను ఉండటమే ప్రాముఖ్యము గాని ఎలా ఆరాధిస్తున్నామన్నది సమస్య కాదని, పేరులో రక్షణ లేదని తలస్తూ మతిపరమైన యిలాంటి అనేక విషయాల్లో మోసపోయారు. ఈ జనులు ఎంత పొరపాటులో ఉన్నారు! దేవుని వాక్యమైన బైబిలు నొద్దకు మరలి రావలసినదిగా నిన్ను కోరుచున్నాము. దానిని మరలా చదివి, ధ్యానించుము. నీవు సేవింపగోరుచున్న ప్రభువు నిమిత్తం లోబడి నీ మనస్సును సరిచేసుకో. ఆయన బోధించే దానిని నమ్ము, ఆయన గ్రంథం చెప్పేదాన్ని గైకొనుము. అప్పుడు మాత్రమే నీవు రైటు కాగలవు. నీకేమైనా సందేహము వస్తే అర్థమయ్యేవరకు పఠించుము. ఆయనను ఆనందపరచటానికి నిజముగా నమ్మి, లోబడి, ఆయన చిత్తాన్ని తెలుసుకోవాలని ప్రభువు కాంక్షిస్తున్నాడు. నీవు అలా చేస్తే యితరులు అలాగే చేస్తారు. అప్పుడు సఖ్యత ఏర్పడి విశ్వాసములోను, అభ్యాసములోను సమైక్యత కల్గుతాది. అలా జరుగుతాదో లేదో యత్నించి చూడు.

---

## మత శాఖలు వాటి అంతర్గత శాఖలు

## *(Denominational & Inter Denominational Churches)*

మనము ఇప్పుడు అనేక సంఘములు కలిగియున్న ప్రపంచములో వున్నాము. ఒక పట్టణ సంఘ వీధులలోనికి మనము వెళ్ళి

నప్పుడు అనేక రకములైన దుకాణములను చూచినట్లు ఈనా
సంఘములనుకూడా అనేకములుగా చూచుచున్నాము. ఈ సంఘ
లన్నియు ఏదో ఒక మతశాఖకో లేక దాని సమన్వయ అంతర్గతశాఖ
చెందియున్నవి.

**Denomination** అను పదము చీలికను, భాగమును సూచిం
చున్నది. మతరీత్యా చెప్పాలంటే ఒక గుంపు అని తెలియజే
చున్నది. అపొస్తలులు బ్రతికియుండి బోధించుచున్న మొదటి శతా
ములో సంఘము యిన్ని శాఖలుగా చీలియుండలేదు. అయితే కొరిం
పట్టణములో క్రైస్తవులలోని దురాలోచనాపరులు కొందరు సంఘ
మును చీల్చుటకు సంకల్పించిరి. ఆ విషయమును వెంటనే పసిగట్టి
అపొ. పౌలు కలిగించుకొని "సహోదరులారా, మీరందరు ఏకభావముతో
మాటలాడవలెననియు, మీలో కక్షలు లేక యేకమనస్సుతోను, ఏక
తాత్పర్యముతోను మీరు సన్నద్ధులై యుండవలెననియు, మన ప్రభు
వైన యేసుక్రీస్తు పేరట మిమ్మును వేడుకొనుచున్నాను. నా సహో
దరులారా, మీలో కలహములు కలవని మిమ్మును గూర్చి క్లోయె
యింటివారివలన నాకు తెలియవచ్చెను. మీలో - ఒకడు నేను పౌలు
వాడను, యొకడు - నేను అపొల్లోవాడను, మరియొకడు - నేను
కేఫావాడను, ఇంకొకడు - నేను క్రీస్తువాడనని చెప్పుకొనుచున్నారని
నా తాత్పర్యము. క్రీస్తు విభజింపబడి యున్నాడా? పౌలు మీకొరకు
సిలువ వేయబడెనా? పౌలు నామమున మీరు బాప్తిస్మము పొంది
తిరా?" అని ఖండించి వారిలో ఉద్భవించిన భేదములను నివారించెను
(1 కొరింథి 1:10-13). పౌలు ఆ సమయమున కలుగజేసుకొని అట్టి
వారిని నివారించకుండిన యెడల నిజముగా పౌలు సంఘము, అపొల్లో
సంఘము, పేతురు సంఘము అను మొదలగు నామములతో అనే
సంఘములు వెలసి యుండెడివి. అపొస్తలులు బ్రతికి యున్నంతవరకు
సంఘము ఐక్యతగా క్రొత్త నిబంధన బోధించు ఒకే ఒక సంఘ

ముగా, ఒకే ఒక శరీరముగా (ఎఫెసి 4 : 4), ప్రతి క్రైస్తవుడు ఆ శరీరములోని ఒక అవయవముగా వుండునట్లు చూచియున్నారు (1 కొరింథి 12:12-27).

## మ త శా ఖ ల త త్వ ం

కాని అపొస్తలులు చనిపోయిన తర్వాత క్రైస్తవులలోని కొన్ని శక్తులు వారిలోని విభేదములవల్ల బాహ్యముగా గ్రీకు సిద్ధాంతముల తోను, అంతర్గతముగా యూదా మతసిద్ధాంతములతోను జీర్ణించుకు పోయి, క్రొత్త నిబంధన బోధలకు స్వస్తిచెప్పి సంఘము చెల్లాచెదరై చీలిపోవుటకు కారకులైరి. నిజానికి యూదా మతముయొక్క ప్రభావమువల్ల పాత నిబంధనలోని పది యాజ్ఞలకు వల్లించుట, మైనపు వత్తులు, సాంబ్రాణి మొదలగు ధూప ద్రవ్యములను వెలిగించుట, ప్రత్యేక యాజకత్వమును అవలంబించుట మొదలిడి, వారి వారి అహంకార దృక్పథములతో వారి సమస్యలకు అనుగుణ్యముగా వారు తయారుచేసుకొన్న స్వంత సిద్ధాంతముల ద్వారా అనేక గుంపులుగా చీలిపోయి యుండిరి. ఈ విషయమును ముందుగనే పసిగట్టిన అపొస్తలులు "అయితే కడవరిదినములలో కొందరు అబద్ధికుల వేషధారణవలన మోసపరచు ఆత్మలయందును దయ్యముల బోధయందును లక్ష్యముంచి, విశ్వాస భ్రష్టులగుదురని ఆత్మ తేటగా చెప్పుచున్నాడు" (1 తిమోతి 4:1-2) అనియు "హితబోధను సహింపక దురదచెవులు గలవారై తమ స్వకీయ దురాశలకు అనుకూలమైన బోధకులను తమకొరకు పోగుచేసికొని, సత్యమునకు చెవి యియ్యక కల్పనాకథలవైపు తిరుగు కాలము వచ్చును" (2 తిమోతి 4:3) అనియు బోధించి వారిలో అలముకొని యున్న అంధకార శక్తులను పారద్రోలుటకు అపొస్తలులు చేసిన కృషి ప్రశంశనీయము. కాని అపొస్తలులు చేసిన బోధనకు విరుద్ధముగా క్రీ. శ. 606 లో రోమన్ కేథలిక్ అనునామమున రోమా చక్రవర్తి యగు బోనిఫెన్ III అనుసరించిన

ప్రపంచ రోమన్ కేథలిక్ సంఘములకు అధ్యక్షునిగా నియమిం
దాని తర్వాత మరికొందరు వారిలోని భేదములవల్ల 12వ శతాబ్దము
ప్రొటెస్టాంట్ అను శాఖను స్థాపించి 16వ శతాబ్దములో వారి ఉ
మము ముగించి అనేక ప్రొటెస్టాంట్ సంఘశాఖలను కూడ స్థాపించి
కాని ఈ విధముగా స్థాపించబడిన రోమన్ కేథలిక్ మరియు ప్రొ
స్టాంటు సంఘ శాఖలు మత్త 16 : 18 లో క్రీస్తు చెప్పిన "ఈబం
మీద నాసంఘమును కట్టుదును" అను మాటలకు విరుద్ధము
వున్నాయి (యోహాను 17:20-21). ఆయన ఐక్యతకొంకు చేసి
ప్రార్థనకు కూడ విరుద్ధంగా వున్నాయి. మనము చదివిన విధంగా
సంఘశాఖలు మానవులు కల్పించిన సిద్ధాంతములపై ఆధార
యున్నాయి. వీరందరు క్రొత్త నిబంధన సిద్ధాంతములను పూర్తి
అవలంబించిననాడు, సంఘశాఖలుగా పిలువబడక పోదురు.

కాని అలాంటి సంఘశాఖలు పెరిగిపోయి యున్నందునను, వా
సంశయములు, వారిలోని భేదభావములవల్లను, వారు చేయు
కల్పితబోధనలను కప్పిపుచ్చుకొనుటకై మరొక చీలికశాఖ వారి
కలసి, వారందరు కలసి చేయు బోధలు సత్యములని తమకు
సంజాయిషి చెప్పుకొనుచు అటు చదువుగాని అమాయకపు ప్రజ
యిటు చదువుకుని యుండియు వారు చేయు బోధ సత్యమా కా
అని బైబిలు తెరచి పరిశోధించు సమయము లేని మనలను కూ
నమ్మించి మోసగించుచున్నారు. కాని దయచేసి కొంచెము
చేసుకొని మీ బైబిలు తెరచి యిప్పుడే చూడండి. "క్రీస్తు బోధయం
నిలచియుండక దానివిడిచిపెట్టు ప్రతివాడును దేవుని అంగీకరింపని వా
ఆ బోధయందు నిలిచియుండువాడు తండ్రిని, కుమారుని అంగీకరిం
వాడై యున్నాడు. ఎవడైన ఈ బోధను తేక మీ యొద్దకు వచ్చి
యొకల వాని మీ యింట చేర్చుకొనవద్దు. శుభమని వానితో చెప్ప
వద్దు" (2 యోహాను 9-10). ఇక్కడ బోధ అనగా సువార్త. సువా

మూడువందలుగాని, మూడుగాని, రెండుగాని లేవు. ఒకే సువార్త. ఎవరు బోధించినను ఆ ఒకేసువార్తను, ఆఒకేబోధను బోధించ వలెనని దీని అర్థము. మనమందరము ఆ సువార్త ప్రకారము నడచుకొన్న యెడల, భేదములు లేక ఒకే శరీరములోని అవయవములవలె వుందుము. అదే క్రీస్తు సంఘము. క్రీస్తుసంఘము కాక బైబిలునందు వేరే సంఘ మెక్కడైనను వున్నదా?

ఈ సంఘశాఖల వారిలోకూడా మంచివారు, దేవునియందు భయముకల్గి నడచుకొనువారు సత్యమును తెలుసుకొనవలెనని ఆసక్తికలిగి ప్రభుకార్యములు చేయువారు లేకపోలేదు. కాని ఆలాంటి వారందరు వారివారి మంచిపనులవల్ల పరలోక రాజ్యనివాసులు కాలేరు. ప్రభువా ప్రభువా అని నన్ను పిలుచు ప్రతివాడు కాక నాతండ్రి చిత్తప్రకారము జరిగించువాడే పరలోకములో ప్రవేశింపగలడని మత్తయి 7:21–23 లో తేటగా చదువగలము.

ఆయన చిత్తము ప్రకారము అనుసరించుమార్గము ఆయన వాక్యము ద్వారా మనకు అనుగ్రహింప బడినందుకు దేవునికి వంద నములు. మొదటి శతాబ్దములో క్రీస్తు శిష్యులవలె క్రీస్తు అనుచరుల వలె మనముకూడా "కేవలము క్రైస్తవులము" గా యుంటూ వారు చేసిన విధంగా ప్రభువుయొక్క సువార్తను వ్యాపింపజేయు కార్యము లలో పాల్గొంటు వారుపొందిన విధంగా మనముకూడా ఆయనయొక్క ఉచితమైన కృపను, ఆశీర్వాదములను పొందుటకు గట్టి ప్రయత్నము చేసిన ఎంతమేలు! (అపొ. 2:38, 41, 47).

మూలం : సన్నీ డేవిడ్.
అనువాదం : రవీంద్రబాబు.
న్యూ ఢిల్లీ

# సాతానా, నా వెనుకకు పొమ్ము

మత్త 16:21-23.

పాపులను రక్షించుటకు లోకమునకు వచ్చిన యేసుక్రీస్తు సర్వ
కాల సర్వదేశ సర్వమానవుల రక్షణకొరకు సిలువలో బలియై చని
పోయి, సమాధి చేయబడి మూడవదినమున తిరిగి లేచుట యను అ
విమోచన సంకల్పమును ఆటంకపర్చి సర్వమానవులను పాపములో
ఉండునట్లు సాతాను నిశ్చయించుకొని క్రీస్తు శిష్యుడైన పేతురు
స్వాధీన పర్చుకొని క్రీస్తును ముఖస్తుతి చేయుటకు ఆరంభించె
అయితే సాతాను తంత్రమును ఎరిగిన ప్రభువు సాతానును ఎదిరించి
గద్దించి తరిమివేసెను. తుదకు దానితల చితుకగొట్టెను. ఇప్పుడు వ్యక్తి
గత రక్షణను ఆటంకపర్చ బూనుకొనిన సాతాను సర్వలోక రక్షణ
మైన క్రీస్తు సిలువ మరణ సమాధి పునరుత్థానములతో సంయుక్తుల
చేయు వ్యక్తిగత రక్షణ కార్యమైన బాప్తిస్మమును పొందకుండునట్లు
సాతాను పేతురువంటి ఆసక్తిగల భక్తులను వశముచేసుకొనియున్నాడు
గనుకనే ఆయామిషను శాఖల నాయకులు క్రీస్తు మరణ, సమాధి
పునరుత్థానములతో ఐక్యపర్చుచున్న బాప్తిస్మము విషయములో
నిర్లక్ష్యము చూపుచూ కొందరు అర్థరహితముగా పసిపిల్లలపై నీళ్ళు
చల్లుట, మరికొందరు పెద్దవారికి భావదూరమైన క్రియయైన చిలకరింపు
నిచ్చుట జరిగించుచుంటే మరికొందరు బాప్తిస్మం రక్షణకొరకు కాదు
రక్షింపబడినవారికే ఇయ్యవలెను అని బోధించుచున్నారు. వేరొకరు
మారుమనస్సు పొంది రక్షించబడి నీమనసులో నిశ్చయత కలిగినపుడు
బాప్తిస్మము తీసుకోవాలంటూంటే, అసలు బాప్తిస్మమే అక్కర లేదు
ధ్యానములు ప్రత్యక్షతలు ప్రార్థనలకు జవాబులు వస్తుంటేచాలు, నేను
పాపిని నాపాపములు క్షమించుము అని ప్రార్థిస్తే రక్షణ పొందవచ్చును
అని బోధించేవారు మరికొందరు. ఈలాగున క్రీస్తు సిలువను వ్యర్థము
చేయు సంగతులను బోధించి సంఘాలను సమకూర్చుకొనుచున్నారు

వారు క్రీస్తు బోధను ఎరుగకుండునట్లు అపవాది ఆధీనములో ఇట్టి వాటిని చేయుచున్నారు.

అయితే బైబిలు బోధించు విధము ఎట్లున్నది? సర్వలోక పుసర్వకాల, సర్వజనుల రక్షణార్ధము క్రీస్తు సిలువ మరణసమాధి పునరుత్థానము ఎంతఅవసరమై యుండెనో క్రీస్తులోనికి అనగా ఆయన మరణసమాధి పునరుత్థానములోనికి బాప్తిస్మముపొంది రక్షింపబడుట ప్రతి విశ్వాసికి అంత అవసరము.

"అందుకనే బాప్తిస్మము పొందినవాడు రక్షించబడును" "పాప క్షమాపణకొరకు బాప్తిస్మము పొందుడి" "బాప్తిస్మముపొంది పాపములు కడిగి వేసుకొనుము" "బాప్తిస్మము ఇప్పుడు మిమ్మును రక్షించుచున్నది" అను వాక్యములు వ్రాయబడియుండెను. (మార్కు 16:16 అ. కా. 2:38, 22:16, 1 పేతురు 3:21).

క్రీస్తును గూర్చి వినుట
వినిన వాక్యమును విశ్వసించుట
మారుమనస్సు పొందుట
క్రీస్తు దేవుని కుమారుడని నోటితో ఒప్పుకొనుట
క్రీస్తులోనికి బాప్తిస్మము పొందుట

అను ఐదు మెట్లును అనుసరించుటవలన పాపికి రక్షణ కలుగును. ఇంతకు వేరైనదేదియు క్రీస్తు రక్షణమార్గముకాదు.

—పాల్ గూటం, గొల్లవిల్లి.

---

## వీరు ఎడతెగక యుండిరి
(అ. కార్య. 2:42)

## వారు ఘనులై యుండిరి
(అ. కార్య. 17:11)

ఎడ తెగక యుండుడి నీప్రభునిబోలి నడుచుటలో ప్రతిదినము వాక్యం పరిశోధించుటలో ఎడ తెగకయుండు. వాక్యానుసారం నడచు

కానుటలో ఘనులై యుండుడి. సిగ్గుపడనక్కరలేని పనివానిగా ఎ
తెగక యుండు. బైబిలు బోధించునది బోధించుటలో ఘనులై యుం
డుడి. మనుష్య కల్పిత పద్ధతులు మానుటలో ఎడ తెగక యుండు. వా
బుద్ధులు పాతిపెట్టుటలో, ఒక్కటే పేరు క్రైస్తవులని నొక్కి చెప్పు
టలో ఘనులై యుండుడి. విశ్వాసం కలుగ వాక్యం వినుటలో ఎ
తెగక యుండుడి. ఆవిరివంటి అవనిలో, రక్షణాలో ఎదుగుటకై
ఘనులై యుండుడి. నవనిబంధన సత్యాలు నెరవేర్చుటలో, ఎ
తెగక యుండుడి. పశిత్వావిధిలేదు. క్రీస్తులో యుంటే, ఎడ తెగ
యుండుడి. నూతన నిబంధన సంఘపాలనకై ఘనులై యుండుడి.
సంఘమొక్కటే. ఎక్కువ లేవనుటకు ఘనులై యుండుడి. బాప్తిస్మ
మొక్కటే పెక్కులు లేవనుటకు, ఎడ తెగక యుండుడి. విశ్వాస
మొక్కటేయని విశ్వసించుటకు ఘనులై యుండుడి. ఆత్మతో, సత్య
ముతో ఆరాధించుటకు ఎడ తెగక యుండుడి. ప్రతీ ఆదివారం ఆరాధన
ఘనులై యుండుడి. ఆరాధనలో వాయిద్యము లనవసరం. అపొస్త
లుల బోధయందు వీరు ఎడ తెగక యుండిరి.

సహవాసమందు వీరు ఎడ తెగక యుండిరి.
రొట్టె విరచుటయందు వీరు ఎడ తెగక యుండిరి.
ప్రార్థన చేయుటయందు వీరు ఎడ తెగక యుండిరి.
కీర్తనలు పాడుటయందు వీరు ఎడ తెగక యుండిరి.
లేఖనములు పరిశోధించుటలో బెరయవారివలె ఘనులై యుండుడి.

ప్రియ సోదరా! సోదరీ! ఎందులో యున్నావు?
లేనిచో వీటిలో ఎడ తెగక యుండుడి.
వీటిలో ఘనులై యుండుడి.

ఎ. ఇశ్రాయేలురాజు,
కాకినాడ.

# "యెహోవాను వెదకుడి"

## *(Seek ye The Lord)*

మనందరికీ అవుసరమైన ఒక సలహాను ప్రవక్తయైన యెషయా ఇచ్చుచున్నాడు: "యెహోవా మీకు దొరుకు కాలమునందు ఆయ నను వెదకుడి. ఆయన సమీపములో ఉండగా ఆయనను వేడు కొనుడి" (యెషయా 55:6). క్రీస్తుపుడు ప్రభువును వెదకు మార్గము లనేకములున్నవి.

మనం మొదటిగా యెహోవా దేవుని గూర్చి తెలిసికోవాలి. "మీమీద నా కాడి ఎత్తికొని నాయొద్ద నేర్చుకొనుడి" యని యేసు ప్రభువు చెప్పాడు (మత్తయి 11:29). మనం నిజంగా దేవుని ఇష్ట పూర్వకంగా యుండాలంటే ఆయనను తెలిసికొనాలి. మన ప్రభువైన యేసుక్రీస్తును తెలిసికొంటే మన తండ్రియైన దేవుని తెలిసికోగలం (యోహాను 1:18).

యెహోవాను వెదకునప్పుడు ఆయన దయనుకూడ మనం వెద కాలి. "దేవుడు మన పక్షమున నుండగా మనకు విరోధి యెవడు?" అని పరిశుద్ధాత్మని సహాయంవలన అపొ. పౌలు చెప్పుచున్నాడు (రోమా 8:31). ప్రభువు మనపక్షాన్నుంటే మనమే ఎక్కువ. ఆయ నను గూర్చి వెదకుటలో ఆయన దయను మనం కనుగొనగలం.

క్రీస్తుపుడు ప్రభువుయొక్క సారూప్యములో ఎదుగడానికి ప్రయత్నించాలి. మనం యేమి చెప్పినా చేసినా ప్రతి దానిలోను యేసుయొక్క మంచి మాదిరిని చూపించాలి. ఇటువంటి స్వభావాన్ని కనుబరచాలంటే మన పాపపు ప్రాచీన స్వభావాన్ని వదులుకోవాలి. మరియు మన చిత్తవృత్తియందు నూతన పరచబడినవారమై నీతియు యథార్థమైన భక్తియు గలవారై దేవుని పోలికగా సృష్టింపబడిన నవీన స్వభావమును ధరించుకోవాలి (ఎఫెసీ 4:22-24). మనం అట్లు చేసినప్పుడు యితరులకు పౌలువలె చెప్పగలం: "నేను క్రీస్తును పోలి

నడుచుకొనుచున్న ప్రకారము మీరును నన్ను పోలి నడుచుకొను (1 కొరింథీ 11:1). మనం క్రీస్తు స్వరూపాన్ని వెదకుచున్నప్పు ప్రజలు ఆయనను మనలో చూస్తారు. వారుకూడ ఆయనను వెదు కొంటారు.

—జాన్ స్టిల్ వె

---

# దేవుని గూర్చిన జ్ఞానము

"సముద్రము జలముతో నిండియున్నట్టు లోకము యెహోవా గూర్చిన జ్ఞానముతో నిండి యుండును" (యెషయా 11:9).

యెహోవాను గూర్చిన జ్ఞానము లోకములో ఏలాగు ఉం వలయునో ప్రవక్త మనకు చెప్పియున్నాడు. భూమిమీద వర్షము దట్టముగ పడినప్పుడు నీరు భూమిపై కొద్దిసేపో, కొన్ని గంటలో, కొన్ని దినములో ఉండును. అయితే సముద్రములో నీరు ఎల్లప్పు ఉండును. ఆసముద్రపు నీరువలె లోకములో దేవుని గూర్చిన అను జ్ఞానము నిండి యుండవలయును. యెహోవాను గూర్చిన జ్ఞానము లోకములో ఏలాగు తెలియును? ఈ బాధ్యతను దేవుడు తన దూ లకు అప్పగించలేదు గాని మనుష్యులకే అప్పగించి యున్నాడు.

దేవుడు తన జ్ఞానము సంఘముద్వారా బయలు వెళ్ళవలెన నిశ్చయించుకొని పౌలుద్వారా ఇలాగు వ్రాయించాడు: "దేవుడు మన ప్రభువైన క్రీస్తు యేసునందు చేసిన నిత్యసంకల్పము చొప్పు పరలోకములో ప్రధానులకును, అధికారులకును సంఘముద్వారా దే యొక్క నానావిధమైన జ్ఞానము ఇప్పుడు తెలియబడవలెనని ఉద్దే శించి, శోధింపశక్యముగాని క్రీస్తు ఐశ్వర్యమును అన్యజనులలో ప్ర టించుటకును, సమస్తమును సృష్టించిన దేవునియందు పూర్వకాలము నుండి మరుగై యున్న మర్మమును గూర్చిన యేర్పాటు యెట్టి

అందరికిని తేటపరచుటకును, పరిశుద్ధు లందరిలో అత్యల్పుడనైన నాకు ఈకృప అనుగ్రహింపబడెను" (ఎఫెసీ 3:8-1).

కనుక సంఘమే దేవుని సాధనమని మనకు తెలియుచున్నది. లేఖనము ఇలాగు చెప్పుచున్నది: "ఎందుకనగా, దేవునిగూర్చి తెలియ శక్యమైనదేదో అది వారిమధ్య విశదమైయున్నది; దేవుడు అది వారికి విశదపరచెను. ఆయన అదృశ్యలక్షణములు అనగా ఆయన నిత్య శక్తియు, దేవత్వమును, జగదుత్పత్తి మొదలుకొని సృష్టింపబడిన వస్తువు లను ఆలోచించుటవలన తేటపడుచున్నవి. గనుక వారు నిరుత్తరులై యున్నారు (రోమా 1:19).

## సృష్టికర్త అదృశ్యుడు

ఇంకను దావీదు మహారాజు ఇలాగు వ్రాసియున్నాడు. "ఆకా శములు దేవుని మహిమను వివరించుచున్నవి. అంతరిక్షము ఆయన చేతి పనిని ప్రచురపరచుచున్నది" (కీర్తన 19:1). భక్తుడైన యోబు గ్రంథములో ఈలాగు ఉన్నది: "అయినను మృగములను విచారిం చుము. అవి నీకు బోధించును. ఆకాశ పక్షులను విచారించుము. అవి నీకు తెలియజేయును. భూమినిగూర్చి ధ్యానించినయెడల అది నీకు బోధిం చును. సముద్రములోని చేపలును నీకు దానిని వివరించును. వీటి అన్ని టినిబట్టి యోచించుకొనినయెడల యెహోవా హ స్తము వీటిని కలుగ జేసెనని తెలిసికొనలేని వాడెవడు?" (యోబు 13:7-9).

కనుక సమస్తాన్ని ఆ అదృశ్య దేవుడే కలుగ జేసెను. ఈ వచన ములనుబట్టి దేవుడు కంటికి కనిపించనివాడు అనగా అదృశ్యుడు అని మనము గమనించగలము. అయితే, నేటి దినములలో అనేకమంది దేవుడు నాకు కనుపించాడు అని చెప్పడము చాలా శోచనీయము.

అయితే ఆ అదృశ్య దేవుడు ఎక్కడ ఉన్నాడు ? అనునదే మన ప్రశ్న. ఈ అదృశ్య దేవునిని వాక్యపు వెలుగులో పరిశీలించెదము.

"పౌలు అరెయొపగు మధ్య నిలిచి చెప్పిన దేమనగా – ఏథెన్సు వారలారా, మీరు సమస్త విషయములలో అతి దేవతాభక్తి గల

వారై యున్నట్టు నాకు కనబడుచున్నది. నేను సంచరించుచు మీ
దేవతా ప్రతిమలను చూచుచుండగా ఒక బలిపీఠము నాకు కనబడెను
దానిమీద తెలియబడని దేవునికి అని వ్రాయబడి యున్నది. కాబట్టి
మీరు తెలియక దేనియందు భక్తి కలిగియున్నారో దానినే నే
మీకు ప్రచురపరచుచున్నాను. జగత్తును అందలి సమస్తము
నిర్మించిన దేవుడు తానే ఆకాశమునకును భూమికిని ప్రభువై యున్న
దున హస్తకృతములైన ఆలయములలో నివసింపడు. ఆయన అంద
కిని జీవమును ఊపిరిని సమస్తమును దయచేయువాడు గనుక తన
కేదైనను కొదువ యున్నట్టు మనుష్యుల చేతులతో సేవింపబడువా
కాడు. మరియు యావద్భూమిమీద కాపురముండుటకు ఆయన
యొకని నుండి ప్రతిజాతి మనుష్యులను సృష్టించి, వారు ఒకవేళ దేవు
నిని తడవులాడి కనుగొందురేమో యని, తన్ను వెదకు నిమిత్తము
నిర్ణయకాలమును వారి నివాస స్థలముయొక్క పొలిమేరలను ఏర్ప
చెను. ఆయన మనలో ఎవనికిని దూరముగా ఉండువాడు కాడు. మన
మాయనయందు బ్రదుకుచున్నాము, చలించుచున్నాము, ఉనికి కలిగి
యున్నాము" (అపో. కా. 17:22-28)

## సమస్తాన్ని చూచువాడు

మరియు హెబ్రీ గ్రంథకర్త ఇలా వ్రాసాడు. "మరియు ఆయన దృష్టికి కనబడని సృష్టము ఏదియు లేదు. మన మెవనికి లెక్క యొప్పచెప్పవలసి యున్నదో ఆ దేవుని కన్నులకు సమస్తమును మరుగు లేక తేటగా ఉన్నది (హెబ్రీ 4:13). కయీను హేబెలుమీద పడి అతని చంపినప్పుడు ఆ విషయము ఆదాము, హవ్వలకు వెంటనే తెలియక పోవచ్చునేమోగాని అదృశ్యుడగు దేవుడు అక్కడ వారిమధ్య ఉన్నాడు. "చెవులను కలుగచేసినవాడు వినకుండునా? కంటిని నిర్మించినవాడు కానకుండునా?" (కీర్తనలు 94 : 9). చెవిని, కంటిని నిర్మించినవాడు వినుచున్నాడు, చూస్తున్నాడు అని కయీను ఎరుగ లేదు. అప్పుడు దేవుడు కయీనుతో నీతమ్ముడైన హేబేలు ఎక్క

ఉన్నాడని అతనిని అడిగినప్పుడు, అతడు - నేను ఎరుగను. నా తమ్మునికి నేను కావలివాడనా? అని దేవునికే ఎదురు చెప్పెను. అయితే రక్తము యొక్క భాషను అర్థముచేసుకొనే దేవుడు వారి మధ్యలో ఉన్నాడని కయీనుకు తెలియలేదు (ఆది 4:10). "ఆయన కన్నులకు మరుగైన సృష్టము యేదియులేదు" (హెబ్రీ 4:13). కనుక ఈ అదృశ్య దేవునిని లేఖనానుసారముగా ఎరిగినవారమై దేవుని యొక్క భవిష్యత్ జ్ఞానమైన సంఘములో అవయవములైన మనము (1 కొరింథీ 13:14), "మూర్ఖమైన వక్రజనము మధ్య నిరపరాధులును, నిష్కళంకులును, అనింద్యులునైన దేవుని కుమారులగునట్లు, సణుగులును, సంశయములను మాని సమస్త కార్యములను చేయుడి. అట్టి జనముమధ్యను మీరు జీవవాక్యమును చేతపట్టుకొని లోకమందు జ్యోతులవలె కనబడవలెనని" (ఫిలిప్పీ 2:14-16), మనము ఎవరికి లెక్క యొప్పచెప్పవలెనో ఆ దేవుని సన్నిధిలో భయపడుచు, మన భక్తి జీవితములను కొనసాగించు కొందుముగాక.

—N. A. వెంకటస్వామి, మద్రాసు.

---

## క్రీస్తు కొరకు ఆత్మలను జయించే సంఘము

"అప్పుడు యేసు ఫిలిప్పుదైన కైసరయ ప్రాంతములకు వచ్చి మనుష్య కుమారుడెవడని జనులు చెప్పుకొనుచున్నారని తన శిష్యులను అడుగగా వారు కొందరు బాప్తిస్మమిచ్చు యోహానుననియు, కొందరు ఏలీయా అనియు, కొందరు యిర్మియా అనియు లేక ప్రవక్తలలో ఒకడనియు చెప్పుకొనుచున్నారనిరి. అందు కాయన - మీరైతే నేను ఎవడనని చెప్పుకొనుచున్నారని వారి నడిగెను. అందుకు సీమోను పేతురు - నీవు సజీవుడగు దేవుని కుమారుడవైన క్రీస్తువని చెప్పెను. అందుకు యేసు సీమోను బర్ యోనా, నీవు ధన్యుడవు. పరలోకమందున్న నాతండ్రి ఈసంగతి నీకు బయలుపరచెనేగాని నరులు నీకు బయలు పరచలేదు. మరియు నీవు పేతురువు; ఈ బండమీద

నా సంఘమును కట్టుదును. పాతాళలోక ద్వారములు దాని యెదు
నిలువనేరవని నేను నీతో చెప్పుచున్నాను. పరలోక రాజ్యముయొక్క
తాళపుచెవులు నీకిచ్చెదను. నీవు భూలోకమందు దేనిని బంధిం
దువో అది పరలోకమందును. బంధింపబడును. భూలోకమందు దే
విప్పుదువో అది పరలోకమందును విప్పబడునని అతనితో చెప్పెను
"ఒక మనుష్యుడు లోకమంతయు సంపాదించుకొని తన ప్రాణము
పోగొట్టుకొంటే అతని కేమి ప్రయోజనము ? ఒక మనుష్యుడు త
ప్రాణమునకు ప్రతిగా నేమి యివ్వగలడు ?" (మత్త 16:13-19, 2

## క్రీస్తే సంఘమునకు పునాది

దేవుని రాజ్యమునకు క్రీస్తే పునాదియై యున్నాడు. నీ
సజీవుడైన దేవుని కుమారుడైన క్రీస్తు అని ఒప్పుకొనిన పేతురు
యేసు తన సంఘమును కట్టుదునని చెప్పెను. పాతాళలోక ద్వా
ములు సహితము క్రీస్తును నిరోధించలేక పోయెను (మత్త 16:18, 19
యేసు రాజ్యము యొక్క తాళపుచెవులను (**Keys**) పేతురున కిచ్చె
నని వాగ్దానము చేసెను. అనగా రాజ్యద్వారమును తెరచు అధికా
మును పేతురుకు యిచ్చెదనని వాగ్దానము చేసెను.

## క్రీస్తుకు సర్వాధికారము ఈయబడెను

మృత్యువును జయించిన క్రీస్తుకు సర్వాధికారము ఈయబడె
(మత్త 28:18). ఆయన తన అపొస్తలులతో మీరు సర్వమానవుల
బోధించుచు, బాప్తిస్మమిచ్చుచు, నేను మీకు ఏయే సంగతుల
ఆజ్ఞాపించితినో వాటి నన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి
చెప్పెను (మత్త 28:19, 20). క్రీస్తుకొరకు ఆత్మలను సంపాదిం
వారితో ఆయన ఎల్లప్పుడు నివాసము చేయును.

## గొప్ప ప్రారంభ దినము

అపొ. కార్యములు 2వ అధ్యాయములో 3000 మంది ప్రజ

మైన ఆత్మలతో పెంతెకొస్తు దినమున సంఘము స్థాపించబడినది.
ఇది రక్తముచే కొనబడిన అత్యుత్తమ సంఘము (అపొ. 2:41-47;
20:28). మనము ఆత్మలను సంపాదించుటకు ప్రేమను, సమయమును
సాధనములుగా యుంచుకొని దేవుని రాజ్యమును మొట్టమొదటిగా
వెదకవలెను (మత్త 6:33). క్రీస్తు రాజ్యము వెలకట్టలేని ఆణిముత్యము,
దాచబడినగని గనుక మీరు వివేకులును, నిష్కపటులునై యుండుడి.
మంచితనముకొరకును సమాధానమును శాంతిని వెదకుటకు పురాతన
మార్గముల తట్టు తిరుగుడి (యిర్మి 6:16, మత్త 10:16, తీతు 2:10).

## సీయోను పురాతన ఓడ

సీయోను పురాతన ఓడఅని క్రీస్తు సంఘమునుగూర్చి అనుకొన
వచ్చును. ఆఓడ తుఫానులకు ఎదురీదుచు మహిమగల నగరుకొరకు
పయనించుచున్నది. (యెష 2:1-4; ప్రక 2:1-4). పురాతన సీయోను
ఓడ A D 33 సం. న పెంతెకొస్తు పండుగదినమున 3000 మంది విశ్వా
సులతో జల ప్రవేశముచేసి జీవితముయొక్క ఆవలి మెట్టు (గమ్యస్థా
నము) చేరువరకు తన ప్రయాణమును కొనసాగించుచూ, అనేకమందికి
రక్షణ ఆశ్రయమును కల్పించుచున్నది (అ. కా. 2:41; 1 కొరింథి
15:24-28).

## రండి, వచ్చి పరలోకముకొరకు బసచేయుడి

తీర్పుకొరకు పయనించు స్నేహితులారా, మీరంతావచ్చి మన
ప్రభువుయొక్క పురాతన సీయోను ఓడలో బసచేయుడి. ఇది సురక్షిత
ముగా రేవు చేర్చగలదు. అనగా అక్షయమైన దేవుని మహిమలోనికి
మిమ్ములను నడిపించగలదు (ప్రక 22:17). ఇట్టి ఓడలోనికి ప్రవేశించి
ప్రయాణించుటకు ఒకడు క్రీస్తునందు విశ్వసించి మారుమనస్సుపొంది,
తనకుగల విశ్వాసమును ఒప్పుకొని బాప్తిస్మమును పొందుటవలన
అస్థాడుగా నెంచబడును. మీభక్తి అనుదినము మీకు ఆనందమును
చేకూర్చును (ప్రక 2:10). గనుక లోనికి ప్రవేశించువాడు తనవిధిని

నిర్వర్తించి, క్షమాపణకొరకు ప్రార్థించిన సంఘంలో సరియైన సభ్యుడుగా నుండగలడు. (అ. కా. 8:22) అయితే ఆయన వెలుగులో నున్నప్రకారము మనమును వెలుగులో నడచినయెడల, మనము అన్యోన్య సహవాసము గలవారమై యుందుము. అప్పుడు ఆయన కుమారుడైన యేసురక్తము ప్రతిపాపమునుండి మనలను పవిత్రులనుగా చేయును (1 యోహా 1:7).

నేడే రక్షణ దినము (2కొరి 6:2). దేవుని ప్రజలు సమాజముగా కూడుకొనుట మానరాదు (హెబ్రీ 10:24, 25).

—K. ప్రసాదరావు, లో...

---

# సత్యప్రకారమైన బాప్తిస్మము

(ఎఫెసీ 4:5)

ప్రతీ క్రైస్తవుడు బైబిలు ఎక్కడ మాట్లాడునో అక్కడ మాట్లాడవలెను - సత్యము ఎక్కడ మౌనముగా ఉండునో అక్కడ మౌనముగా ఉండవలెను. (మత్తయి 15:6-9). ఎందుకంటే బైబిలు దేవునినుండి కలిగియున్నది (కీర్తనలు 119:160). ఆచారము మానవుని నుండి కలిగినది. దేవుని వాక్యమైతే అట్టివాటిని ముట్టవద్దనియు, రుచి చూడవద్దనియు, చేతపట్టుకొనవద్దనియు బోధించుచున్నది (కొలస్సీ 2:20-22).

బాప్తిస్మము ఒక్కటేయని ఎఫెసీ 4:5 బోధించుచుండగా ఈనాడు మానవులు అనేక బాప్తిస్మములు కలవని తమ ఇచ్ఛానుసారముగా చిలకరింపులు, కుమ్మరింపులు, జెండాక్రింద దూకుట, ఆత్మ బాప్తిస్మము, మొదలగు కొన్నింటిని స్వకీయముగా స్థాపించుకొని యున్నారు. కట్టి బాప్తిస్మములనుగూర్చి బైబిలునందు ఎచ్చటను కనుగొనలేము. సరిగదా ఇన్ని రకములైన బాప్తిస్మము లన్ని

బాప్తిస్మము ఒక్కటే (ఎఫెసీ 4:5) **అను** వాక్యమునకు విరుద్ధముగా కనబడుచున్నవి. గనుక సత్యప్రకారమైన బాప్తిస్మము ఒక్కటేయని బైబిలు బోధించుచున్నది.

పైన తెలుపబడిన వివిధరకములైన బాప్తిస్మములు సత్యప్రకారముగా ఎలాగున కాదో అలాగే నీటిలో ముంచబడిన ప్రతిముంచడమును సరియైనది కానేరదు. ఉదహారణకు—కొన్ని సంఘములవారు ముంచుటనే ఆచరింతురు, గాని క్రీస్తులో లేకుండా, లేక జన్మించకుండా వేరే మానవనామముతో కట్టబడిన సంఘములలోనికి ముంచబడుచున్నారు. గనుక అదియును సత్యప్రకారమైన బాప్తిస్మము కానేరదు. మరియొక సంఘమువారు "బాప్తిస్మము కేవలము సంఘసభ్యడగుటకు గుర్తింపుకొరకు మాత్రమే, బాప్తిస్మముయొక్క ప్రయోజనం" అని అందురు. బైబిలు అయితే పాపక్షమాపణకొరకు బాప్తిస్మము పొందవలెనని బోధించుచున్నది (అపొ. 2:38). అలాగే విశ్వసించినప్పుడే రక్షణ కలుగును, కేవలము విశ్వాసము మాత్రము చాలు అని కొందరు వాదింతురు. యేసుక్రీస్తు శిష్యులకు ఆజ్ఞాపించుచు నమ్మి బాప్తిస్మము పొందినవారు రక్షణ పొందుదురని చెప్పెను (మార్కు 16:16). గనుక ఈనాడు ప్రతి మానవుడును కేవలము విశ్వసించినంత మాత్రముననే రక్షణ పొందలేడు, అలాగైతే దయ్యములుకూడ విశ్వసించి రక్షణపొందు అవకాశము కలదు (యాకోబు 2:19). కాబట్టి రక్షణ విషయములో బైబిలు ఏమిచెప్పుచున్నదో దాని నంతటిని నెరవేర్చుటద్వారా రక్షణ సాధ్యమగును.

—K. శాంతారావు, కాకినాడ.

---

గమనిక :—మీ అడ్రసులో మార్పు వచ్చినా, మీరు మాకు జాబు వ్రాసినా, లేక M. O. పంపినా మీ సత్యవాక్కు అడ్రసు నంబరును దయచేసి తెలియజేయుండి. ఇది అత్యవసరం !

# నిజమైన ఐక్యత

## (True Unity)

యేసు తండ్రియు తానును ఏలాగు ఏకమై యున్నారో అలా
మనమును ఏకమైయుండవలెనని ప్రార్థించాడు (యోహాను 17:2
అయితే తండ్రి, ఆయన ఏలాగు ఏకమై యున్నారనేది ఇప్పుడు మ
ప్రశ్న. వారు బోధయందు ఏకమైయున్నారు. యేసు ఇట్లు చెప్ప
"నేనుచేయు బోధ నాదికాదు; నన్ను పంపినవానిదే" (యోహా
7:16). వారివలెనే మనమును ఏకమై యుండాలని యేసు ప్రా
నందువలన, ఆయన బోధించిన బోధనే మనం బోధించాలి. దానికి
మితమైనదేదియు నిజమైన ఐక్యత కాజాలదు.

డినామినేషన్లమధ్య శాంతియుత సహజీవనం ఉంటే అదే యే
ప్రభువు కోరుచున్న ఐక్యతయని కొందరనుకొంటారు. డినామినేష
పరస్పర విరుద్ధ బోధలనుచేస్తు యుంటారు గనుక ఇది అబద్ధం. ఐక్య
కలిగియుండాలంటే బోధకూడా ఒకటే అయ్యుండాలి. దేవుని బోధ
భిన్నంగా డినామినేషన్లు ఉన్నవి. దేవుని బోధకు వ్యతిరేకంగా వి
గింపబడుట పాపం.

## ఏకత్వమా? కలయికా?

మానవులు ఏకత్వానికి బదులు కలయిక సరిపోతుంది అను
చున్నారు. ఈ రెంటిమధ్య చాల భేదమున్నది. ఏకత్వం అంటే స
వంగా అన్ని విషయాల్లోను ఒక్కటే అయ్యుండుట, కలయిక (Uni
అంటే ఏకముకాని వాటిని అతికించుట, సమీకరించుట. ఐక్య
విభిన్నత్వానికి తావులేదు. కలయిక అయితే మానవకల్పిత ఆ
ముపై నిర్మించబడినందున దానిలో గందరగోళానికి తావున్న
మైన ఐక్యత మానవాభిప్రాయములపై గాక దేవుని వాక్య
ఆధారపడియున్నది.

కలయికతో మానవులు సంతృప్తిజెందుచున్నట్లు కనబడు
గాని దేవుడయితే ఐక్యతను కోరుచున్నాడు. నిజమైన ఐక్యత స

బడాలంటే విభాగాలు ఏర్పడడానికగు కారణాలను మనం తెలుసు
కోవాలి. మానవుడు దేవుని చిత్తానికి లోబడుటకు నిరాకరించినప్పుడు
విభజన కలుగుతుంది. మత పరమైన విభజనకు దేవుడు కారకుడు కాదు,
నిజమైన ఐక్యతకు మాదిరి దేవుని వాక్యమే.

దేవునితో నిజమైన ఐక్యతకలిగియుంటే మనజీవితాలకు నూతన
భావం సమకూరును. మనం క్రైస్తవులమైనప్పుడు దేవుని ఆత్మీయ
కుటుంబముతో, అనగా సంఘముతో చేర్చబడుదుము (అపొ. కా.
2:47). క్రీస్తులో మనపైనున్న తండ్రియైన దేవునితోనేగాక, ప్రక్కన
ఉన్న సహోదరులతో సరియైన సంబంధము కలిగి యుందుము.
( 1 యోహాను 1:3). మనం దేవుని వాక్యానికి లోబడినప్పుడు దేవుని
తోను, సహోదరులతోను సహవాసము కలిగియుందుము. ఇట్టి ఐక్య
తను మనం కలిగి యుండాలని దేవుడు కోరుచున్నాడు. నీవాయనకు
ఇంకాలోబడనట్లయితే, నీచిత్తాన్ని ఆయనకుసమర్పించి బాప్తిస్మంపొంది
నీవాయనకు ఎందుకు విధేయుడవు కాకూడదు? నీవాయనతో ఏకం కావా
లని ఆయన కోరుచున్నాడు. నీవుకూడా కోరుచున్నావా? మానవులు
బైబిలునుగూర్చి ఏమిచెప్పుచున్నారో దానికంటే మానవులనుగూర్చి
బైబిలు ఏమి చెప్పుచున్నదో మనం తెలిసికొనుటకు దాన్ని పఠించాలి.

క్రైస్తవ మతశాఖలు బైబిలుపై ఆధారపడినట్టివికావు. బైబిలు
గూర్చి కొంతమంది ఉపదేశకులు చేసే బోధపై విభజన లేర్పడినవి.
బైబిలు మాత్రమే మన మార్గదర్శి యైనప్పుడు మనకు నిజమైన ఐక్యత
ఏర్పడును. విభజన బైబిలునుబట్టి మాత్రం కాదు. అది మానవాభి
ప్రాయములను బట్టి యున్నది. బైబిలు ప్రమాణ పుస్తకము లన్నిటిని
నిష్ప్రయోజనం కావిస్తుంది. దేవుడు కోరునట్టి ఐక్యత కొరకు పాటు
పడుటలో అది మాత్రమే మన మార్గదర్శియై యుండవలెను.

—జాన్ P. గ్రే.

# క్రైస్తవునిగా ఎందుకు ఉండాలి?

## ( *Why be a Christian ?* )

1. పాపములు క్షమింపబడుటకు, క్రీస్తునందు క్రొత్త జీవితాన్ని ఆరంభించుటకు (అపొ. కా. 2:38; రోమా 6:4).
2. దేవునితోను, మనుష్యులందరితోను సమాధానము కలిగి యుండుటకు (ఫిలిప్పీ 4:7).
3. క్రీస్తు దేనికైతే చనిపోయాడో, ఆ సంఘములో సభ్యునిగా యుండుటకు (అపొ. కా. 20:28).
4. దేవుడు మన సమస్తావసరములను తీరుస్తాడని తెలుసుకొనుటకు (ఫిలిప్పీ 4:19).
5. దేవుడు మన ప్రార్థనలను విని తన చిత్తానుసారముగా జవాబిచ్చునని తెలుసుకొనుటకు (1 పేతురు 3:12).
6. క్రైస్తవులతో సమావేశమై సహవాసము కలిగి యుండుటకు (అపొ. కా. 20:7).
7. ప్రభు రాత్రిభోజనంలో పాలుపంచుకొని, ప్రభువు మనకొరకేమి చేసారో జ్ఞాపకముంచుకొనుట కొరకు (లూకా 22: 9-20).
8. సువార్త రక్షణ సంకల్పమును ఇతరులకు ప్రకటించుట కొరకు (అపొ. కా. 8:4).
9. నిత్యజీవ నిరీక్షణను కలిగియుండుట కొరకు (యోహాను 3:16).
10. మన జీవితములను పవిత్రముగా ఉంచుకొంటూ తండ్రియైన దేవుని వాగ్దానములను అవలంబించుటకొరకు (2 కొరింథీ 7:1).

నీవింకను క్రైస్తవుడవు కాని యెడల ఆలస్యమేమియు చేయక క్రైస్తవుడవు కమ్ము. నీవు క్రైస్తవుడవై దేవుని నుండి తొలగి పోయిన యెడల కృపనుండి తొలగి పోయావు. ప్రభువు నొద్దకు తిరిగి రమ్ము. ఆయన కనిపెట్టుచున్నాడు (1 యోహాను 1:8).

—వాడే మార్టిన్

# జ్యోతిషము : తప్పా? కాదా?

## (*Astrology : Right or wrong?*)

గ్రహచలనము వలన మానవ జాతిపై కలుగు ప్రభావమును, భవిష్యత్తులో జరిగే సంఘటనలను చెప్పే అబద్ధ జ్ఞానాన్ని జ్యోతిషం అని మనం చెప్పుకోవచ్చు. జ్యోతిషాన్ని అనుసరిస్తు ఒకడు దేవుని సంతోషపరచగలడా? దేవుడు జ్యోతిషాన్ని ఖండించుచున్నాడు. ఈ దిగువ కారణాలను పరీక్షించు:

1. అది నిషేధించబడిన జ్ఞానాన్ని వెదుకుతుంది. "రహస్యములు మన దేవుడైన యెహోవాకు చెందును. అయితే ... బయలుపరచబడినవి యెల్లప్పుడు మనవియు మన సంతతి వారివియునగును" (ద్వితీ 29:29). భవిష్యజ్ఞానమును ప్రభువు తన యొద్దనే ఉంచుకొన్నాడు. "కాలములను సమయములను తండ్రి తన స్వాధీన మందుంచుకొని యున్నాడు; వాటిని తెలిసికొనుట మీ పనికాదు" (అపో. కా. 1:7).

2. అది విగ్రహారాధనతో ఆరంభమైనది. అన్య దేవతలకు, అనగా సూర్యునికైనను చంద్రునికైనను ఆకాశనక్షత్రములలోని దేనికైనను నమస్కరించి ఆరాధించుటను దేవుడు నిషేధించాడు. అది హేయకరము (ద్వితీ 17 : 2-4). మోషే చట్టప్రకారము వాటి నారాధించువారు మరణశిక్షకు పాత్రులు.

3. అది పాడుచేయు గుణము కలది. "యెహోవా సెలవిచ్చుచున్న దేమనగా-అన్యజనముల ఆచారముల నభ్యసింపకుడి. ఆకాశమందు అగపడు చిహ్నములకు జనములు భయపడును. అయితే మీరు వాటికి భయపడకుడి" (యిర్మియా 10: 2).

4. అది పనికిమాలినది. "యెహోవానగు నేనే సమస్తమును జరిగించువాడను. నేనొకడనే ఆకాశమును విశాలపరచినవాడను. నేనే భూమిని పరచినవాడను. ప్రగల్భుల ప్రవచనములను వ్యర్థముచేయువాడను, సోదెగాండ్రను వెర్రివానిగా చేయువాడను, జ్ఞానులను వెను

కకు త్రిప్పి వారివిద్యను అవిద్యగా చేయువాడను నేనే" (యెషయా 44:24-25).

5. అది నిష్ఫలమైనది. దేవుడిట్లు సవాలు చేయుచున్నాడు: "జ్యోతిష్కులు, నక్షత్రసూచకులు, మాసచర్య చెప్పువారు నిలువబడి నీమీదికివచ్చునవి రాకుండ నిన్ను తప్పించుదురేమో ఆలోచించుము. వారు కొయ్యకాలువలెనైరి. అగ్ని వారిని కాల్చివేయుచున్నది. జ్వాల యొక్క బలమునుండి తమ్ముతాము తప్పించుకొనలేక యున్నారు" (యెషయా 47:13, 14).

లేఖనములు మన జీవనమునకును భక్తికిని కావలసినవాటి నన్నిటిని దయచేయుచున్నవి (2 పేతురు 1:3). ప్రార్థన ద్వారా మనం దేవుని సహాయాన్ని అడుగవచ్చు. జ్యోతిషముతోసహా ప్రతివిధమైన కీడునకు మనం దూరముగా యుండాలి (1 థెస్స 5:22).

—జాన్ వాడ్

Regd. No. H/KD—45/KD.H.O.

From
SATYA WAKKU
P.O. Box. 80
KAKINADA–533 001

To
..............................
..............................
..............................
..............................